# వక్రగములు

కల్పలత గదిలో ప్రవేశిస్తూ విశ్వం చేతిలోవున్న చిన్న పుస్తకాన్ని చూచి విస్తుపోయింది. అది తన డైరీ!

కల్పలతకూ, విశ్వానికీ పెళ్లి జరిగి ఇంకా నెల రోజులు కాలేదు. వాళ్లది ప్రేమ వివాహం కాదు. పెళ్లికి ముందు ఆ ఇద్దరికీ పరిచయమున్నా, ఆ పరిచయం ప్రేమార్ద్రం కాదు. కనీసం స్నేహార్ద్రమైనా కాదు.

ఓ రోజు వుదయం, ముసురాబట్టి సన్నగా వాన చినుకులు జారుతున్న ఎల్లటివేళ, విశ్వం మెట్ల పైనుంచి వరండాలో కాలుబెట్టబోతూ, వాలు కుర్చీలో చేరగిలబడి ఏదో పత్రిక చదువుకుంటున్న కల్పలతను చూచి, ముందుకు వెళ్లడానికి సాహసించలేక, కాసేపు ఏం చెప్పాలో తెలియక గుటకలు మింగి కడకు ధైర్యంచేసి "అయ్యగారి కోసం వచ్చాను" అన్నాడు.

"రావచ్చునే! అభ్యంతర మేముంది?" అంది కల్పలత.

"ఈ అమ్మాయి పెడసరంగా మాట్లాడుతుంది. కాస్త జాగ్రత్తగా వుండాలి" అనుకున్నాడు విశ్వం.

కానీ విశ్వం అభిప్రాయం పూర్తిగా నిజంకాదు. పెడసరంగా మాట్లాడ్డం చేతనైనప్పటికీ, కల్పలత అహరహమూ అలా మాట్లాడ్డానికి అలవాటుపడిన అమ్మాయి కాదు. స్వయంగా కల్పించుకుని ఇంకా ఒకటి రెండు ప్రశ్నలు వేసివుంటే విశ్వంకూడా ఆ విషయాన్ని గ్రహించగలిగి వుండేవాడు. కానీ ఇంతలోనే డి. యస్. పి. రాజశేఖరంగారు లోపలినుంచి వరండాలోకి వచ్చేశారు.

అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేయబోయి, అంతలో ఇది నివాసగృహమని జ్ఞప్తికి రాగా, విశ్వం సమాళించుకుని రాజశేఖరంగారికి 'గుడ్‌మార్నింగ్' చెప్పాడు. "కూర్చో, కూర్చో అబ్బాయ్" అని రాజశేఖరంగారు కుమార్తె వైపు తిరిగి, "లోపలికెళ్లి వాళ్లకు కాఫీ ఇక్కడికే పంపమను అమ్మాయ్! అన్నట్టు రెండు కప్పులు కావాలి" అన్నారు.

"అబ్బె, నే నిప్పుడే త్రాగి వచ్చానండీ" అన్నాడు విశ్వం.

"కొంప ముంచేశావు? మద్యపానానికి త్రివని షేధ ముందబ్బాయ్! మళ్లీ యస్. ఐ. వి." అంటూ కప్పు ఎగిరిపోయేటట్టు నవ్వసాగారు రాజశేఖరంగారు.

డ్యూటీలో డి. యస్. పి. గారికీ, ఇంట్లో రాజశేఖరంగారికీ వున్న తారతమ్యాన్ని చూచి విశ్వం విస్తుపోయాడు. ఆఫీసులో రాజశేఖరంగారు అగ్గిరాముడు! ఆ రూక్ష వీక్షణాలు, ఆ పరుష వాక్కులు ఇక్కడ లేవు. 'డ్యూటీ అంటే డ్యూటీ. మర్యాదంటే మర్యాద. ఆఫీసర్లకందరికీ ఇలాంటి బుద్ధి పట్టుబడితే ఎంత బాగుండును!' అనుకున్నాడు విశ్వం.

పనిమనిషి ఏం తొందరపనిలో వున్నదో, కల్పలతే కాఫీ తెచ్చింది. "తీసుకో, తీసుకో" అంటూ రాజశేఖరంగారు ఒక కప్పు చేతికి తీసుకున్నారు.

విశ్వం రెండు గుటకల్లో కప్పు ఖాళీచేసి, చేయి మూతి త్రాగిన అప్పుడిలా తయారై, అంతలోనే ముఖ కవళికలు మార్చుకోడానికి ప్రయత్నం చేయసాగాడు.

కానీ రాజశేఖరంగారు మాత్రం సంగతి గ్రహించేశారు.

"కప్పులు మారిపోయినట్టున్నాయ్! నీ కాఫీలో పంచదార తక్కువైందిగదూ! నేనా కప్పు తీసుకోవలసింది. ఏ మమ్మాయ్, నువ్వయినా చెప్పగూడదూ?" అన్నారు రాజశేఖరంగారు.

కల్పలత పక్కన నవ్వేస్తూ "చక్కెర తక్కువయితే ఆ మాట చెప్పగూడదా నాన్నా! ఇదేదో శిక్షగా



కల్పలత అతని చేతిలోని తన డైరీ చూచి విస్మయపోయింది

"రహస్యాలున్నాయని కాదు. ఒక్కొక్కప్పుడు రహస్యాలకన్నా మామూలు విషయాలే కదిలించివేస్తాయి. అసలు నేనీ డైరీని ఇంత సేపు చదివివుండేవాణ్ణిగాను. కానీ ఒక వాక్యం కళ్ళబడగానే నేను హడలెత్తిపోయాను. మరికొన్ని పుటలు తిరగవేద్దామనిపించింది."

తాగించి రెండు గుక్కల్లో కప్పు ఖాళీ చేయమని ఎవ రన్నారు?" అంది.

శేఖరంగారు మళ్లీ మునుపటిలా నవ్వసాగారు. విశ్వం నవ్వలేక, నవ్వలేక ఓ నవ్వు కాని నవ్వును మెల్లగా నవ్వేశాడు.

అంతమ్మకు మించిన వూహాగానాలతో వగటికలలు కనడం వడుచువాళ్ల విషయంలో పెద్ద అవరాధ మేమీ గాదు. శేఖరంగారి దగ్గరనుంచి సెలవు తీసుకుని స్టేషనుకు వెళ్తూ విశ్వంకూడా అప్పటికప్పుడే ఓ గాలిమేడ కట్టేశాడు. కారణమేమి తెలియదు గాని డి. యస్. పి. గారికి తనన్నా చెప్పరానంత ఆదరం గలిగింది. విచిత్రమేమిటంటే తనలో ఆయ నకు ఇంటల్లుడికి కావలసిన హంగులన్నీ కన్పించాయి! నిజాని కా హంగు లేవీ తనకు లేవన్న విషయం జగ ద్విదితం! కానీ అదృష్టం అలా కలిసి వచ్చింది. ఇంకే ముంది, బాజాలు, భజంత్రీలు, ఓహో ఆటలు, పాటలు! ఈ వూహాలకు చిట్టచివర కల్పలత!

కల్పలత! ఉలిక్కిపడ్డాడు విశ్వం. వాస్తవ ప్రపం చానికి తగ్గట్టుగా తన వూహాలు ప్రసరించడం ఎందు కైనా మంచిదని అత డొకసారి గట్టిగా తన బుద్ధిని తనే మందలించుకున్నాడు. కల్పలత పెడసరంగా మాట్లాడుతుంది. చేదు కాఫీ ఇస్తుంది. అసలు కల్ప లతే పంచదార లేని కాఫీ! ఆమె ఎవరికి ఇంపైన మాటుందో ఏమోగాని, తనకు మాత్రం రుచించదు.

★

"అలమారాలో పుస్తకాలు తిరగేస్తుండగా ఈ డైరీ కనిపించింది. తెరవగూడదు, తెరవగూడదను కుంటూనే తెరచి నాలు గైదు పుటలు చదివేశాను లతా!" అన్నాడు విశ్వం. అతడి మాటల్లో చనువు, క్షమాపణ ఏ యే పాళ్లలో మిళితమై వున్నాయో లత కర్థంకాలేదు.

"చదివినా అందులో ఏం రహస్యాలున్నాయి లెండి! అంతా మామూలు జీవితపు గొడవలేగా!" అంటూ కల్పలత తేలిగ్గా నవ్వడానికి ప్రయత్నించింది.

"అహ రహస్యాలున్నాయని కాదు! ఒక్కొక్క ప్పుడు రహస్యాలకన్నా మామూలు విషయాలే హృద యాన్ని కదిలించివేస్తాయి. అసలు నే నీ డైరీని ఇంత సేపు చదివివుండేవాణ్ణిగాను. కానీ ఒక వాక్యం కళ్ళబడ గానే నేను హడలెత్తిపోయాను. మరికొన్ని పుటలు తిరగవేద్దామనిపించింది."

"ఏదీ, ఆ వాక్యాన్ని నన్నోసారి చూడ నివ్వండి" అంటూ కల్పలత విశ్వానికి దగ్గరగా వెళ్లింది. అది చాలా చిన్న వాక్యం. ముచ్చటగా మూడు పదాలు మాత్రమే అందులో వున్నాయి.

"దురదృష్టవమా! నువ్వే నేను"

"ఏమిటది! కాస్త వివరంగా చెబుతావా లతా!" అన్నాడు విశ్వం.

లత కుర్చీలో కూచుంటూ గాఢంగా నిట్టూర్పు విడిచి "ఏముంది! మీ కర్థంగాని మాట లందులో ఏమున్నాయి?" అంది.

"మాటలర్థమౌతున్నమాట నిజమే! భావంకూడా ముంజేతి కంకణంలా తెలిసిపోతూనే వుంది. కానీ ఈ వాక్యం నీపట్ల ఎలా సార్థకమౌతుందో, అదే నాకు తెలియడంలేదు. నువ్వు వున్నతోద్యోగి కూతురివి.

# శ్రీ మధురాంతకం రాజారాం

డబ్బుకు కొదవలేని ఇంట్లో పుట్టి పెరిగావు. డబ్బూ, గౌరవమూ, భోగభాగ్యాలూ—వీటి మధ్య మెలిగావు. దురదృష్ట దేవత ఏ వైపునుంచి నిన్ను సమీపించ డానికి ప్రయత్నించిందో నా కవగతం కావడంలేదు."

"మీకు తెలుసునో తెలియదో! నేను పుట్టిన మరు నాడే మా అమ్మ చనిపోయింది" అంది కల్పలత. అదే తన దురదృష్టాని కంతా మూలకారణమన్న భావాన్ని ధ్వనిస్తూ.

"పుట్టగానే తల్లిని పోగొట్టుకోడం నిజంగా దురదృష్టమే! ఇప్పుడే నా సంగతొకటి నీకు చెప్పుకోవా లనిపిస్తోంది. నేను భూపతనం కాకముందే తల్లి గర్భంలోనే చనిపోవలసినవాణ్ణి!"

కల్పలత తెల్లబోయింది!

"మా అమ్మకు నాకు ముందుగా ఆరుగురు బిడ్డలు: నలుగురు కుర్రాళ్ళు, ఇద్దరు ఆడపిల్లలు. అప్పటికే మా అమ్మ బిడ్డలతో విసిగిపోయింది. ఏదో పాడి కానుపు నిలిచిందని రూఢికాగానే ఆమె మందో మాకో పుచ్చుకుని ఆ 'పీడ' తొలగించుకోడానికి తీవ్రంగా ప్రయత్నించింది. అవసరమైన మందు దొరికిందికూడా!"

"అయ్యయ్యో, ఇంకేం గతి?" వ్యాకులపడింది కల్పలత.

"భయపడకు, భయపడకు. ఈ ప్రాణం మొండిది. ఆఖరు క్షణాల్లో ఈ సంగతి తెలుసుకుని నాన్నగారు అమ్మమీద మండిపడ్డారు. అలాటి పని చేస్తే ఇక నీ ముఖం చూడననీ మందలించారు. ఎలాగైతేనేం, ఈ జీవి ప్రప్రథమ బాలారిష్టం దాటుకుని గండం గడిచి బయటపడ్డాడు...అనవసరంగా నీ కథకు అడ్డు తగి లాను. మీ అమ్మ చనిపోయింది. ఆ తరువాత ఏమైంది?

"మళ్లీ నా చదువును గురించి చెప్పుకోవాలి. చెప్పుకుంటే సిగ్గుచేటు! నేను ప్రతి క్లాసులోనూ రెండేళ్ళుండి చదివాను. స్కూల్ ఫైనల్లో మాత్రం రెండేళ్ళు స్కూల్లో చదివి మిగిలిన రెండు సార్లూ ఇంట్లోవుండి చదివి మొత్తం నాలుగు సార్లూ తగలేశాను. మీరనుకోవచ్చు నాకు శ్రద్ధ లేదని! నాన్న గారూ ఆ మాటే చెప్పేవారు. అయితే నేను మాత్రం రాత్రి తెల్లవారులూ టీనీళ్ళు త్రాగి చదివేవాణ్ణి! కాని క్వశ్చన్ పేపరు చేతికొచ్చేసరికి రాత్రి చదివిన విషయాలేవీ బుర్రలోకి వచ్చేవికావు. అక్కడ ఖాళీ! ఎప్పుడూ ఖాళీ!...చదివి పరీక్షలు వ్యాసైవుంటే మా నాన్నగారు ఎంతవరకైనా చదివించివుండేవారు. ఫెయిలయిన ఒక్కొక్కసారి నేను కార్చిన కన్నీరు ఒక్కొక్క చెరువై వుంటుంది. ఏడ్చాను. ఏడ్చాను. తర్వాత నా మానాన నేనే వూరుకున్నాను. ఓదార్చ డానికైనా నా కెవరున్నారు? మా అమ్మ ఎప్పుడో చని పోయింది. మా పిన్నికి నే నొక్కడాన్ని. ఈ ఇంట్లో వున్నట్టే స్పృహ వుండదు."

కల్పలత కళ్లల్లో కన్నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఛా, వూరుకో లతా! గడచిన విషయాలన్నీ తలచుకుని ఏడుస్తారా ఎవరైనా! ఏమైతే చదువు




ప్రెసిడెంట్

వెజిటబుల్ హెయిరాయిల్, స్నో, అండ్ టాల్కం పౌడరు ఎంతో ఉల్లాసంగాను, గుణకరంగాను ఉంటాయి.

(సం.) సావిత్రి.

తయారు చేయువారు:

రథొడ్ ట్రేడింగ్ కంపెనీ, మద్రాసు-1.

